RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
# హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 457 | 25 మంగళవారం ఆగస్టు 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

### నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను
# కేంద్రం అవమానించింది
**: సీఎం రేవంత్‌రెడ్డి**



అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తనకు జరిగిన అవమానం కాదని.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని అన్నారు. కేంద్రం తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని విమర్శించారు. బ్రిటన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.బ్రిటన్ పర్యటనకు అనుమతించారని, కానీ అమెరికా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వలేదన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. తన పర్యటనలో ఎలాంటి దాపరికం లేదని స్పష్టం చేశారు. ఏదైనా దాపరికం ఉందని విదేశాంగ శాఖ భావిస్తే అందుకు కారణాలను స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.విదేశాల్లో ఉన్నప్పుడే ఈ అంశంపై స్పందిస్తే తనను దేశద్రోహి అంటారని రేవంత్ అన్నారు. అందుకే భారత్‌కు తిరిగొచ్చిన తర్వాత స్పందిస్తున్నానని చెప్పారు. తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడమే తన పర్యటన ఉద్దేశమని తెలిపారు.

అమెరికా పర్యటనకు తాను వెళ్లలేకపోయినా రాష్ట్ర అధికారులు అక్కడికి వెళ్లారని రేవంత్ చెప్పారు. పెట్టుబడులు, అంతర్జాతీయ సంస్థలతో సంబంధాల విషయంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకోబోతున్నామని తెలిపారు.గుజరాత్ సీఎంకు విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తున్నారని రేవంత్ అన్నారు. తెలంగాణ సీఎంకు మాత్రం ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇది వివక్షకు నిదర్శనమని ఆరోపించారు. గుజరాత్ గుత్తాధిపత్యానికి ఇదే ఉదాహరణ అని వ్యాఖ్యానించారు.తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడాన్ని అడ్డుకోవడమే కేంద్రం నిర్ణయం ఉద్దేశమని రేవంత్ విమర్శించారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు గుజరాత్‌కు మద్దతు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీ ఎంపీలకు అవసరం లేదా అని నిలదీశారు.

# నాకు తెలుగు అర్థమవుతుంది
**: ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్**



ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గ పరిధిలోని ముసునూరులో నాన్-జీఎంఓ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాన్ని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సీఎం చంద్రబాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించి సభలోని వారిని అలరించారు. తనకు తెలుగు అర్థమవుతుందని.. కానీ స్పష్టంగా మాట్లాడలేనని చెప్పారు.

మన దేశంలో జనవరి 14న సంక్రాంతి పంటల పండుగను విభిన్న పేర్లతో కలిసికట్టుగా జరుపుకుంటామని పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణల్లో సంక్రాంతిగా, తమిళనాడులో పొంగల్‌గా, పంజాబ్‌లో లోహ్రీగా, అసోంలో బిహూగా పిలుచుకుంటామని గుర్తుచేశారు.దేశంలో 8 రాష్ట్రాల్లో 17,500 మంది రైతులు దాదాపు 40 వేల ఎకరాల్లో పాప్‌కార్న్ మొక్కజొన్నను పండించడం అభినందనీయమన్నారు. అమెరికా నుంచి పాప్‌కార్న్ దిగుమతి చేసుకోవడం మానేసి, మనమే అక్కడికి ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని చెప్పారు. డ్రోన్లను రైతులకు అద్దెకు ఇచ్చే పథకం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1,200 కోట్లను మహిళా సంఘాలకు కేటాయించిందని వివరించారు. మహానది నుంచి కావేరి నది వరకు నదుల అనుసంధానం కేవలం కలగానే మిగిలిపోదని, కొంత సమయం పట్టినా భవిష్యత్తులో తప్పకుండా వాస్తవ రూపం దాలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాజకీయ సన్యాసం ప్రసక్తే లేదు
**: మమతా బెనర్జీ**



తాను రాజకీయాల నుంచి వైదొలిగే ప్రసక్తే లేదని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. బీజేపీని అధికార పీఠం నుంచి దించే వరకు తన పోరాటం ఆగదని ఆమె తేల్చిచెప్పారు. సోమవారం ఆన్‌లైన్ వేదికగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన నాలుగు నెలల్లోనే బీజేపీ అసలు స్వరూపం ప్రజలకు అర్థమైందని ఆమె పేర్కొన్నారు. ఎన్ఆర్సీ అమలు చేసేందుకే కేంద్ర ప్రభుత్వం జనగణనను ఒక సాకుగా వాడుకుంటోందని ఆరోపించారు. జనగణన దరఖాస్తులపై సంతకాలు చేసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 'అన్నపూర్ణ భండార్' పథకం కింద ఆర్థిక సాయం అందడంలో జాప్యం జరుగుతోందని, అనర్హత సాకుతో లబ్ధిదారుల సంఖ్యను కుదించడం ఎన్నికల వాగ్దానాలను ఉల్లంఘించడమేనని ఆమె విమర్శించారు.ఇటీవల జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ, వామపక్ష విద్యార్థి సంఘాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణల వెనుక బీజేపీ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. క్యాంపస్‌లలో హింసను ప్రేరేపిస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా లక్షలాది మంది అర్హులైన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారని, వారి పేర్లను తిరిగి చేర్చేందుకు అవసరమైతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మమతా బెనర్జీ స్పష్టం చేశారు.

### కెనడా దిగుమతులపై
# 50 శాతం సుంకాలు..
**- ట్రంప్ సంచలన నిర్ణయం**



అమెరికా, కెనడా దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చింది. కెనడా నుంచి దిగుమతి అయ్యే కార్లు, ట్రక్కులు, వాహన విడిభాగాలు, ఉక్కుపై ఏకంగా 50 శాతం మేర సుంకాలను విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ కొత్త టారిఫ్‌లు 2027 జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు.తమ దేశ వ్యవసాయ ఉత్పత్తులపై కెనడా అధిక సుంకాలను విధిస్తోందని, దీనివల్ల అమెరికా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ట్రంప్ ఆరోపించారు. కెనడా వైఖరి కారణంగానే తమకు 60 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు ఏర్పడిందని ఆయన మండిపడ్డారు. ఇకపై కెనడాను ప్రత్యేక దేశంగా పరిగణించబోమని, వాణిజ్య వ్యవహరాల్లో ఆ దేశంతో కలిసి ముందుకు సాగడం కష్టంగా మారిందని వ్యాఖ్యానించారు.కెనడా వాణిజ్యంలో 95 శాతం వాటా అమెరికాతోనే ముడిపడి ఉందని, తమతోనే ఆ దేశానికి అత్యధిక అవసరం ఉందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, అమెరికాలో తయారైన వస్తువులకు మాత్రం ఈ సుంకాల నుంచి మినహాయింపు ఉంటుందని ఆయన వెల్లడించారు.

ఇరు దేశాల మధ్య ఇటీవల జరిగిన వాణిజ్య చర్చలు విఫలమవ్వడంతోనే ట్రంప్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ట్రంప్ నిర్ణయంపై కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా స్పందించారు. అమెరికాపై ప్రతీకార సుంకాలను విధిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సుంకాలు సెప్టెంబర్ 8 నుంచే అమల్లోకి వస్తాయని ఆయన వెల్లడించారు. ఇప్పటికే కెనడాకు చెందిన 20 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులపై అమెరికా 50 శాతం సుంకాలను విధించిన నేపథ్యంలో, తాజా పరిణామాలతో ఇరు దేశాల మధ్య వాణిజ్య పోరు మరింత ముదిరే అవకాశం ఉంది.

# నాపై నిఘా పెట్టారు..
### సీఎం సోదరుడిపై ఎంపీ అర్వింద్ సంచలన ఆరోపణలు



నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సోమవారం తెలంగాణ ప్రభుత్వం, పోలీసు యంత్రాంగంపై సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడి ఆదేశాల మేరకు, ఒక ఏసీపీ స్థాయి అధికారి తన కదలికలపై నిఘా ఉంచినట్లు ఆయన ఆరోపించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను ఉద్దేశించి ఆయన ఒక పోస్ట్ చేశారు."డీజీపీ సీవీ ఆనంద్ గారూ, మీరు నాకు దశాబ్దాలుగా తెలుసు. మిమ్మల్ని ఎప్పుడూ ఒక సమర్థవంతమైన అధికారిగానే పరిగణించాను. అయితే, ముఖ్యమంత్రి సోదరుడి ఆదేశాల మేరకు ఒక ఏసీపీ స్థాయి అధికారికి నా కదలికలను పర్యవేక్షించే బాధ్యతను అప్పగించినట్లు నా దృష్టికి వచ్చింది" అని అర్వింద్ తన పోస్టులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన పోలీసుల పనితీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "తెలంగాణ పోలీసులు రాజ్యాంగానికి, చట్టబద్ధమైన అధికార యంత్రాంగానికి లోబడి పనిచేస్తారా? లేక ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల ఆదేశాల మేరకు నడుచుకుంటారా? అనేది ఇక్కడ ఉత్పన్నమవుతున్న ప్రాథమిక ప్రశ్న" అని ఆయన నిలదీశారు. పోలీసులు కేవలం చట్టానికి మాత్రమే జవాబుదారీగా ఉండాలని, ఏ రాజకీయ కుటుంబానికీ కాదని తాను ఆశిస్తున్నట్లు అర్వింద్ స్పష్టం చేశారు.

# కొండా సురేఖ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన



తెలంగాణ మంత్రి కొండా సురేఖకు పార్టీ క్రమశిక్షణా సంఘం షోకాజ్ నోటీసు జారీ చేసిన ఉదంతంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. పార్టీ అంతర్గత వ్యవహారాలపై తాను బహిరంగంగా వ్యాఖ్యానించబోనని, క్రమశిక్షణా సంఘమే దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన వెల్లడించారు.ఇటీవల వరంగల్ జిల్లా గీసుగొండలో నిర్వహించిన మంత్రి కొండా సురేఖ పుట్టినరోజు వేడుకలో ఆమె కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. సీఎం రేవంత్ రెడ్డితో పాటు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని ఉద్దేశించి ఆమె చేసిన విమర్శలు పార్టీలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న టీపీసీసీ క్రమశిక్షణా సంఘం, వివరణ కోరుతూ మంత్రి సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది.షోకాజ్ నోటీసుకు మంత్రి కొండా సురేఖ ఇప్పటికే లిఖితపూర్వక సమాధానం సమర్పించారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగతమని, ఆ అంశానికి తనను బాధ్యురాలిని చేయవద్దని వివరణలో పేర్కొన్నట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో, పార్టీ క్రమశిక్షణ విషయంలో ఎవరూ అతీతులు కారని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

### ఉద్యోగాలు భర్తీ చేయకుండా
# రిజర్వేషన్లకు ఎసరు
**: మల్లికార్జున ఖర్గే**



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, లక్షలాది పోస్టులను ఖాళీగా ఉంచడం ద్వారా రిజర్వేషన్లను పరోక్షంగా నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం లేకుండానే రిజర్వేషన్లను అంతం చేసేందుకు ప్రభుత్వం ఈ మార్గాన్ని ఎంచుకుందని ఆయన మండిపడ్డారు.ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఖర్గే కొన్ని కీలక గణాంకాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, 2015లో కేంద్ర ప్రభుత్వంలో 4.21 లక్షల పోస్టులు ఖాళీగా ఉండగా, 2024 నాటికి ఆ సంఖ్య 8.24 లక్షలకు చేరింది. ప్రస్తుతం రైల్వే శాఖలో 2.40 లక్షలు, రక్షణ శాఖలో 2.41 లక్షలు, హోం మంత్రిత్వ శాఖలో 1.10 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, శాశ్వత ఉద్యోగాలను కాంట్రాక్టు ఉద్యోగాలుగా మార్చడం ద్వారా రిజర్వేషన్ ఫలాలను దెబ్బతీస్తున్నారని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలలో 5.1 లక్షల శాశ్వత ఉద్యోగాలను తొలగించారని, అదే సమయంలో కాంట్రాక్టు కార్మికుల వాటా 19 శాతం నుంచి 49 శాతానికి పెరిగిందని వివరించారు. "రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం లేదు... రిజర్వేషన్లు ఉన్న ఉద్యోగాలను తొలగిస్తే చాలు" అంటూ ఆయన తన పోస్టులో ప్రభుత్వాన్ని ఎండగట్టారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# రెండున్నర సంవత్సరాలు అవుతున్న పెబ్బేరు రోడ్డు పనులు ప్రారంభించడం లేదు

## నాయకుల పేర్ల మీద బలం లేకన లేదా మొదలు పెట్టాలని ఆలోచన రాకన

## అధిక మెజారిటీ ఇచ్చిన పెబ్బేరు మునిసిపాలిటీపై మేఘ రెడ్డికి ప్రేమ తక్కువ అయిందా ?

## విస్తరణ పనులకు మున్సిపల్ ప్రజల ఎదురుచూపులు

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి లక్ష్మీ నారాయణ

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని పెబ్బేర్ వనపర్తి ప్రధాన రహదారి నిర్మాణ పనులు రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇంకా చేపట్టకపోవడంపై పెబ్బేరు పట్టణ ప్రజలు నాయకులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డికి పెబ్బేరు పట్టణం నుంచి భారీ మెజార్టీ ఇచ్చిన ఫలితం లేకుండా పోయింది. రోడ్డు నిర్మాణ పనులతో పాటు రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోయిన వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పెబ్బేరు నుంచి వనపర్తి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ప్రతిరోజు భారీగా వాహన రాకపోకలు సాగుతున్నాయి. రోడ్డు నిర్మాణ పనులు ఆలస్యం కావడంతో పట్టణ ప్రజలకు ఇబ్బందులు పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని పెబ్బేరు మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.



# ఘనంగా ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల ప్రెషర్స్ వేడుకలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ

హనుమకొండలోని ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల ప్రెషర్స్ వేడుకలు ఎన్టీఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సాంబశివరావు హాజరై వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, సోషల్ మీడియా, డ్రగ్స్ వంటి చెడు ప్రభావాలకు దూరంగా ఉండాలని సూచించారు.

అనంతరం కళాశాలలో అత్యధిక మార్కులు, రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ జక్కుల రాజు యాదవ్, చైర్మన్ మందల శోభ, డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



# ఓవర్‌లోడ్ లారీలపై కఠిన చర్యలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 24:-

ఇబ్రహీంపట్నం: లారీల్లో పరిమితికి మించి సరుకు రవాణా చేస్తూ నిబంధనలు ఉల్లంఘించే వారికి తెలంగాణ లారీ అసోసియేషన్ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా రెడ్ బ్రిక్స్ రవాణా చేసే లారీల్లో ఓవర్‌లోడ్‌కు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని నిర్ణయించినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. లారీ పాసింగ్ సామర్థ్యం 35 టన్నులకు మించకుండా మాత్రమే సరుకు తరలించాలని యజమానులు, డ్రైవర్లు, రెడ్ బ్రిక్స్ తయారీదారులకు సూచించారు.

ఓవర్‌లోడ్‌తో రవాణా చేయడం వల్ల రహదారులపై వాహనాల నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉండటంతో పాటు రోడ్లు దెబ్బతినడం, ప్రమాదాల ముప్పు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని అసోసియేషన్ పేర్కొంది. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి లారీ యజమాని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరింది. ఇప్పటికే రాష్ట్రంలోని రెడ్ బ్రిక్స్ తయారీదారులు, లారీ యజమానులకు 35 టన్నుల పరిమితిపై సమాచారం అందించినట్లు వెల్లడించారు. నిర్ణయించిన పరిమితిని దాటి ఓవర్‌లోడ్‌తో లారీలు నడిపితే సంబంధిత అధికారుల సమక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనల ఉల్లంఘనకు పాల్పడే వాహనాలను సీజ్ చేయడంతో పాటు, డ్రైవర్లపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇదిలా ఉండగా, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు ఇప్పటికే రెండు రెడ్ బ్రిక్స్ ఓవర్‌లోడ్



లారీలను అప్పగించినట్లు లారీ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఇకపై ఓవర్‌లోడ్ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, రవాణా నిబంధనలు పాటిస్తూ సహకరించాలని లారీ యజమానులను అసోసియేషన్ కోరింది.

# ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభం

కాచిగూడ, ఆగస్టు 24: హిందూ స్మశాన వాటిక ట్రస్ట్ ఆధ్వర్యంలో కాచిగూడ హుద్రాస్‌పెంటలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం ట్రస్ట్ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు, ఫిజియోథెరపీ, హోమియోపతి, యోగా, ఉచిత న్యాయ సేవలతో పాటు మహిళలకు ఉచిత టైలరింగ్, ఎంబ్రాయిడరీ, మగ్గం, బ్యూటీషియన్ తదితర కోర్సుల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే కంప్యూటర్ కోర్సుల్లో కూడా ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభిస్తామని వెల్లడించారు.






హిందూ స్మశాన వాటికలో కాలభైరవ ఆలయ నిర్మాణాన్ని త్వరలో చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు ప్రారంభించి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రజలు వైద్య సేవలు, శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాంనాథ్ ఆశ్రమం బేగంబజార్ సేవారాం మహరాజ్, రాజ్‌కుమార్ విగ్, సత్యనారాయణ, డాక్టర్ కొండా శ్రీనివాస్‌రావు, ఎం. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రోకర్ల మాటలు నమ్మితే భూమి గల్లంతే!

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 24:-

రంగారెడ్డి జిల్లా: 22-ఏ జాబితాలో ఉన్న భూములు, భూ భారతి రికార్డులకు సంబంధించిన వ్యవహారాల్లో ప్రజలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి సూచించారు. భూముల రికార్డులను సరిచేస్తామని, 22-ఏ జాబితా నుంచి భూములను తొలగిస్తామని, భూ భారతి ద్వారా హక్కులు కల్పిస్తామని కొందరు మధ్యవర్తులు, బ్రోకర్లు ప్రజలను నమ్మించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఇలాంటి వ్యక్తుల మాటలు నమ్మి డబ్బులు చెల్లించి మోసపోవద్దని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. భూమిని కొనుగోలు చేసే ముందు లేదా భూమికి సంబంధించి ఎలాంటి లావాదేవీ చేపట్టే ముందైనా సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించాలని సూచించారు. సర్వే నంబర్, భూమి ప్రస్తుత స్థితి, 22-ఏ జాబితాలో ఉందా లేదా, భూ భారతి రికార్డులు, ఇతర చట్టపరమైన అంశాలను అధికారికంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేయిస్తామని చెప్పే దళారులు, బ్రోకర్లకు ఎలాంటి నగదు చెల్లించవద్దని కోరారు. భూములకు సంబంధించిన సమస్యలు, రికార్డులపై సందేహాలు ఉంటే సంబంధిత తహసీల్దార్ కార్యాలయాన్ని లేదా అధికారిక రెవెన్యూ కార్యాలయాలను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు.




భూ వ్యవహారాల్లో మధ్యవర్తులను ఆశ్రయించకుండా ప్రభుత్వ నిబంధనలు, అధికారిక విధానాలను మాత్రమే అనుసరించాలని చంద్రారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శ్రీలక్ష్మి హాస్పిటల్‌లో నూతన గ్యాస్ట్రో సెంటర్ ప్రారంభం



హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ

హనుమకొండలోని శ్రీలక్ష్మి టెస్ట్ ట్యూబ్ బేబీ & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్యాస్ట్రో సెంటర్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ట్రోఎంటరాలజీ నిపుణులు డా. జి. శ్రేషిక్ (ఐతీ. +. ాావంప్త్రతీఱఎ) పాల్గొన్నారు. గ్యాస్ట్రో సెంటర్ ద్వారా జీర్ణకోశ సంబంధిత వ్యాధులకు ఆధునిక పరీక్షలు, చికిత్సలు అందుబాటులోకి రానున్నాయి. రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు ఆధునిక సదుపాయాలతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నూతన గ్యాస్ట్రో సెంటర్ సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఒక్కింటికి ఒక మొక్క.. పచ్చదనమే లక్ష్యం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 24:-

రంగారెడ్డి జిల్లా: రాష్ట్రవ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించి, ప్రతి వ్యక్తి, ప్రతి ఇంటికి ఒక మొక్క అందించేలా చర్యలు చేపట్టాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ నెల 25న నిర్వహించనున్న ప్రత్యేక వన మహోత్సవ కార్యక్రమంలో నిర్దేశిత లక్ష్యానికి అదనంగా కనీసం 10 శాతం మేర మొక్కలు నాటేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వన మహోత్సవం అమలుపై సోమవారం మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాల వారీగా మొక్కల పెంపకం పురోగతిని సమీక్షించారు. ఈ నెల 23 నాటికి రంగారెడ్డి జిల్లాలో 78.540 లక్షల మొక్కలు నాటే లక్ష్యానికి గాను 45.287 లక్షల మొక్కలు నాటి 57.66 శాతం పురోగతి సాధించినట్లు వెల్లడైంది. రాష్ట్రవ్యాప్తంగా 1606.286 లక్షల లక్ష్యానికి 906.853 లక్షల మొక్కలు నాటి 56.46 శాతం సాధించారు. ఒక్క వ్యక్తికి ఒక మొక్క.. ఒక్క ఇంటికి ఒక మొక్క" అనే నినాదంతో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని మంత్రి సూచించారు. విద్యార్థులు, ఎన్‌సీసీ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, పరిశ్రమల ప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాలు, రైతులు, యువత, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. దేవాలయ ప్రాంగణాల్లో సంప్రదాయ ప్రాధాన్యత కలిగిన వృక్షజాతులను నాటాలని, నాణ్యమైన మొక్కలను మాత్రమే పంపిణీ చేయాలని సూచించారు. పట్టణాల్లో అర్బన్ ఫారెస్టులకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు చెరువుల పరిసరాలు, గౌడ సమాజ భూముల్లో తాటి మొక్కలు పెంచాలని తెలిపారు. తక్కువ వర్షపాతం నేపథ్యంలో మొక్కల పెంపకంతో పాటు భూగర్భ జలాల సంరక్షణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కే. కిరణ్మయి, డీఎఫ్ఓ శివ ఆశిష్ సింగ్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, డీఈఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు.ం




# సమీకృత జిల్లా కార్యాలయం ప్రజావాణికి 53 ఫిర్యాదులు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 24:-

రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి మొత్తం 53 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోరుతూ అర్జీలు సమర్పించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి స్వీకరించి, సంబంధిత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో మాట్లాడిన అధికారులు వారి సమస్యల వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజల నుంచి అందుతున్న ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు వాటి పురోగతిని సమీక్షించాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరగకుండా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 26 ఫిర్యాదులు, ఇతర శాఖలకు సంబంధించి 27 ఫిర్యాదులు అందాయి. మొత్తం 53 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మొహబ్బత్‌నగర్ గ్రామంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు సర్పంచ్ రాజు నాయక్

హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 24

మొహబ్బత్‌నగర్ గ్రామంలో 24 గంటల విద్యుత్ సరఫరా, వ్యవసాయ అవసరాల కోసం ఏ జి ఎల్ ప్రత్యేక సరఫరా అందించేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్ పనులను పరిశీలిస్తున్న వర్త్య రాజు నాయక్ ఉప సర్పంచ్ నల్ల వోలు శ్రీనివాస్ రెడ్డి వార్డు సభ్యులుగ్రామ విద్యుత్ సౌకర్యాల కొరకు సహకరిస్తున్న ఏ ఈ చక్రపాణి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



# భూ సర్వే వేగవంతం చేయాలని ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది

### సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్...




హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్

టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్వీభవన్లో భూ సర్వే వేగవంతం చేయాలని ఎంపీడీవో వసంత రామ్ ఎమ్మార్వో స్వరూప రాణి గారికి పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో రీ భూముల సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినది కానీ ఇప్పటివరకు సాదా బై నామాలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇప్పటివరకు ఒక్కరికి కూడా పట్టవచ్చునా దాకాలు కానరావడం లేదు దళితులు గత 50 సంవత్సరాలుగా సాగులో ఉన్న ఇప్పటివరకు పట్టాలు ఇచ్చిన పరిస్థితి లేదు రాష్ట్ర ప్రభుత్వం మాటలకే పరిమితమైనది చేతల్లో విఫలమైందని చెప్పేసి ఆరోపిస్తా ఉన్నాం మండలానికి సర్వే చేసేఅధికారులను కేటాయించినప్పటికీ ఇప్పటివరకు అధికారులు పనిలో లేకపోవడం సర్వే మాత్రం నామ మాత్రంగా జరుగుతోంది జిల్లా కలెక్టర్ గారు అన్ని మండల తాసిల్దార్ ఆఫీస్ లను సందర్శించి సర్వేలనువేగవంతం చేసి సన్న చిన్న కార్ రైతుల దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం పార్టీ మండల కార్యదర్శి అంబాల అశ్వద్ధామ పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కేఎల్ఆర్

### మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి కెఎల్ఆర్



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 24:)

మహేశ్వరం: ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా తనదైన ముద్ర వేస్తున్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలు, విద్యార్థులు, యువత, మహిళలు, వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడమే తన ప్రధాన లక్ష్యంగా కేఎల్ఆర్ ముందుకు సాగుతున్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వాటికి పరిష్కార మార్గాలు చూపించడం ద్వారా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తున్నారు."పదవి కంటే ప్రజాసేవే ముఖ్యమనే ఆలోచనతో, మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అనే సంకల్పంతో కేఎల్ఆర్ పనిచేస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి.మహేశ్వరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కేఎల్ఆర్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు ముందుకు సాగుతున్నాయి.

# అనుమతులు లేకుండా అక్రమ ప్లాట్లు

### - వెంటనే చర్యలు తీసుకోవాలంటూ ప్రజావాణిలో ఫిర్యాదు



హైదరాబాద్ ఎస్టేట్ లక్ష్మీ నారాయణ పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ శివారులో సర్వేనెంబర్ 652.653.654 మొత్తం భూమి విస్తీర్ణం 21 ఎకరాల 16 గుంటలు భూమిలో ప్రభుత్వం నుండి నాలా అనుమతులు మరియు డిటిసిపి అనుమతులు లేకుండా శ్రీ మారుతి ఆగ్రో ఫామ్స్ సంస్థ ఫామ్ పేరుతో భూమిని విక్రయింపచేస్తున్నారు. ఇట్టి విషయంలో ప్రజలకు మోసం చేస్తూ ప్లాట్లు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని అంతేకాకుండా ఇట్టి ఫామ్ ల్యాండ్ పేరుతో ప్రజలకు గుంటల రూపంలో అమ్మి రిజిస్ట్రేషన్ చేసేందుకు మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రయత్నాలు చేస్తున్నారని ఆ సంస్థ చేస్తున్న మోసాలను అరికట్టి వెంచర్ ను వెంటనే నిలిపివేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని రంగాపూర్ గ్రామ ఉపసర్పంచ్ పెద్దింటి నందీశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాల సతీష్ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కావాలి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలి




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 24:-

ఇబ్రహీంపట్నం: ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వాహనదారులు, వారి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం డివిజన్ ఏసీపీ కె. పి .వి. రాజు పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల డ్రైవింగ్‌పై నియంత్రణ, ఏకాగ్రత, నిర్ణయ సామర్థ్యం తగ్గిపోతాయని ఏసీపీ తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి వాహనదారులతో పాటు అమాయకుల ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండి తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని సూచించారు.

వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ వంటి చెల్లుబాటు అయ్యే పత్రాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు వాహన బీమా ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. తప్పు మార్గంలో వాహనాలు నడపకుండా, అతివేగానికి దూరంగా ఉండి నిర్ణీత వేగ పరిమితులను పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా, సురక్షితంగా వాహనాలు నడపాలని ఏసీపీ కె. పి. వి. రాజు ట్రాఫిక్ సిఐ జితేందర్ రెడ్డి కోరారు.

# ప్రభుత్వ భూమిలో వెంచర్ రోడ్డు.. కలెక్టర్‌కు ఫిర్యాదు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 24:-

మహేశ్వరం: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కొంగరకుర్దుఏ రెవెన్యూ గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందని ఆరోపిస్తూ రైతు రాచలక్ష్మణ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇటీవల కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించి, ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. కొంగరకుర్దుఏ రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 289లో సుమారు 380 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు తెలిపారు. గతంలో ఈ భూమిని రావిరాల, కొంగరకుర్దు గ్రామాలకు చెందిన రైతులకు లావణి పట్టాల కింద కేటాయించారని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించి, భూసేకరణ ప్రక్రియ ద్వారా సర్వే నంబర్ 289లోని భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి వెంచర్‌కు రహదారి నిర్మిస్తున్నారని రాచ లక్ష్మణ్ ఆరోపించారు. సుమారు అర కిలోమీటరు మేర, దాదాపు 10 ఎకరాల పరిధిలో రోడ్డు పనులు చేపడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి, ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణానికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, భూమిని రక్షించేందుకు తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 24:-

ఇబ్రహీంపట్నం: యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ, వారిలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు క్రీడా పోటీలు నిర్వహించారు. సాయి కీర్తన్ రెడ్డి లెగసీ నిర్వహణలో చేపట్టిన ఈ కార్యక్రమాల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన యువత, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆగస్టు 16న నిర్వహించిన టోర్నమెంట్‌తో పాటు ఆగస్టు 23న వాలీబాల్, కో-కో, కబడ్డీ తదితర క్రీడల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 1,200 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఆగస్టు 29న జరగనున్న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడా స్ఫూర్తిని గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తరించేందుకు ఫౌండేషన్ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోంది.

ఈ సందర్భంగా బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్‌రెడ్డి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నియోజకవర్గంలోని సుమారు 100 గ్రామాలకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అక్షయ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి, మనీష్ రెడ్డి, చెరుకూరి రవీందర్, మడుపు గోపాల్, పున్నమి రాము, సామల శ్రీనివాస్ రెడ్డి, ఓరుగంటి రాములు, మంగ ఐలేష్, వట్టిపల్లి రాంరెడ్డి, పీఈటీలు, ఫౌండేషన్ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షమే: సబితా ఇంద్రారెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 24:-

బడంగ్‌పేట: భారత రాష్ట్ర సమితి ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల పక్షాన నిలబడి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తోందని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం బడంగ్‌పేట ఏజీఆర్ కాలనీ, నాదర్గుల్ శాంతినగర్ కాలనీ, గుర్రంగూడ, జీబీఆర్ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాదర్గుల్ మెయిన్ రోడ్డు నుంచి గాంధీనగర్ గ్రామం వరకు ధ్వంసమైన రహదారిని పునరుద్ధరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నాదర్గుల్ ప్రభుత్వ పాఠశాల నుంచి ఆదిభట్ల వరకు రహదారి నిర్మాణానికి రూ.75 లక్షలు మంజూరు చేసి టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.కార్యక్రమాల్లో బడంగ్‌పేట బీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# కోతులు, వీధి కుక్కల బెడదపై ప్రజావాణిలో ఫిర్యాదు




హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్

చిట్యాల: చిట్యాల మండల కేంద్రంలో కోతులు, వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ మండల ప్రజావాణిలో ఫిర్యాదు సమర్పించారు.మండల కేంద్రంలోని పలు కాలనీలు, ప్రధాన వీధులు, నివాస ప్రాంతాల్లో కోతులు గుంపులుగా సంచరిస్తూ ఇళ్లలోకి ప్రవేశించడం, ఆహార పదార్థాలను తీసుకెళ్లడం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు బయటకు వెళ్లే సమయంలో కోతుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

అదేవిధంగా వీధి కుక్కల సంఖ్య కూడా అధికంగా ఉండటంతో రోడ్లపై ప్రయాణించే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కుక్కలు గుంపులుగా తిరుగుతూ వాహనదారులను వెంబడించడం, ప్రజలను భయపెట్టడం, రాత్రి వేళల్లో రోడ్లపై సంచరించే వారిని ఇబ్బందులకు గురిచేయడం వంటి పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు.కోతులు, వీధి కుక్కల బెడద కారణంగా ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. కోతుల నియంత్రణకు అటవీశాఖ, స్థానిక సంస్థలు, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవడంతో పాటు, వీధి కుక్కల నియంత్రణకు నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ప్రధానంగా పాఠశాలలు, మార్కెట్ ప్రాంతాలు, కాలనీలు, ప్రధాన రహదారుల వద్ద సమస్య తీవ్రంగా ఉన్నందున ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను అధికారులు పరిగణనలోకి తీసుకుని తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మండల కేంద్రానికి చెందిన గుర్రపు శ్రీధర్, దేవరకొండ సత్యనారాయణ, చరపల్లి వెంకటేశ్వర్లు, చైతన్య గుప్త తదితరులు పాల్గొన్నారు. ప్రజల భద్రత, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖలు సమన్వయంతో వెంటనే చర్యలు చేపట్టాలని వారు కోరారు.

# రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు

### : సర్పంచ్ దేవేందర్ నాయక్



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు24):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో..:అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యమని గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ అన్నారు.మహేశ్వరం మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలో గూడ మంగమ్మమల్లేష్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.కేఎల్ఆర్ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు గంగారం గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని దేవేందర్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్, విలేజ్ సెక్రటరీ మహేష్, వార్డు సభ్యులు ఎం.మోహన్,ఎం.రవి,ఎం.ధర్మ, లబ్ధిదారులు గూడ మంగమ్మమల్లేష్,ఆగమయ్య,యాదయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
25 మంగళవారం ఆగస్టు 2026

# కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

హైదరాబాద్ ఎస్టేట్ 23 08 2026 ఆదివారం వలిగొండ

వలిగొండ మండలంలోని శ్రీ సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం మరియు నూతన కమిటీ ఏర్పాటు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కురుమ యువ చైతన్య రాష్ట్ర కమిటీ, కురుమ సంఘం నాయకులు, సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కురుమ సమాజం అభివృద్ధి, ఐక్యత, యువత భవిష్యత్ కార్యాచరణ, సామాజిక సమస్యల పరిష్కారం తదితర అంశాలపై ఆత్మీయంగా చర్చించడం జరిగింది. అనంతరం కురుమ యువ చైతన్య సమితి మండల నూతన కమిటీని ఏర్పాటు చేశారు . వలిగొండ మండల కురుమ యువ చైతన్య సమితి అధ్యక్షులు బుగ్గ కృష్ణ కురుమ, వలిగొండ పట్టణ అధ్యక్షులు గా కౌడే కృష్ణ కురుమ,ప్రధాన కార్యదర్శి రేగు శ్రీధర్ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే కార్తీక్ కురుమ ఉపాధ్యక్షులు బర్ల వెంకన్న కురుమ, మహిళ శ్రీశైలం కురుమ, కుండే శ్రీధర్ కురుమ, చేకూరి మత్స్యగిరి కురుమ, కోశాధికారి కౌడే సురేష్ కురుమ, ప్రచార కార్యదర్శి, బుగ్గ మధు కురుమ, కార్యదర్శి ఎమ్మె వెంకటేశం కురుమ, చేకూరి శశికుమార్ కురుమ, ఎగే నరేష్ కురుమ, , సహాయ కార్యదర్శిలు, ఎమ్మె భరత్ కురుమ, బొడిగ కన్ని కురుమ, కార్యవర్గ సభ్యులు, బుగ్గ సందీప్ కురుమ , ఉలిపే ఈశ్వర్ కురుమ, గౌరవ అధ్యక్షులుగా మూట లింగస్వామి కురుమ, బుగ్గ సత్యనారాయణ కురుమ, గౌర సలహాదారులుగా, జూకాంటి వెంకటేశం కురుమ కొండ నరసింహ కురుమ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన బాధ్యతలు స్వీకరించిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీ కురుమ సమాజ సంక్షేమం కోసం ఐకమత్యంతో పనిచేస్తుందని నాయకులు తెలిపారు.





ఈ సందర్భంగా కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు కుండె వెంకటేష్ కురుమ మాట్లాడుతూ కురుమ సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని, యువతను చైతన్యపరిచి సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర , గౌరవ అధ్యక్షులు, చిర్ర చందు కురుమ, రాష్ట్ర కన్వీనర్ కొండే శ్రీకాంత్ కురు మ, వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే రవి కురుమ, ఉపాధ్యక్షులు మీసే సత్యనారాయణ కురుమ, రాష్ట్ర గౌరవ సలహాదారులు చేగురి కుమార్ కురుమ, కోశాధికారి రావుల ఐలయ్య కురుమ, ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షులు కాల్నే మల్లేశం కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలన్ శ్రీనివాస్ కురుమ, రాష్ట్ర ప్రసార కార్యదర్శి బండారు శ్రీశైలం కురుమ, యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ కేమిడీ ఉపేందర్ కురుమ, వలిగొండ పిఏసిఎస్ చైర్మన్ బుగ్గ బీరప్ప కురుమ, జిల్లా నాయకులు కంకల కిష్టయ్య కురుమ దయ్యాల శ్రీశైలం కురుమ నాతల్లగూడెం గ్రామ సర్పంచ్ మోటి జంగమ్మ లింగస్వామి కురుమ ,మాజీ సర్పంచ్ ఉలిపే మల్లేష్ కురుమ ఉప సర్పంచ్ కళ్ళే హేమలత పరమేష్ కురుమ , వలిగొండ ఉప సర్పంచ్ మాల్గా మాధవి వెంకటేష్ కురుమ, కౌడే లింగస్వామి కురుమ, నారి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ హఠావో ఉద్యమం తప్పు

## కుల వివక్ష అంతరించే వరకు రిజర్వేషన్లు కొనసాగాలి

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి
కాకినాడ ఆగస్టు 24, 2026:
రిజర్వేషన్లను తొలగించాలంటూ జరుగుతున్న "రిజర్వేషన్ హఠావో" ఉద్యమాన్ని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డా. పిట్టా వరప్రసాద్ తీవ్రంగా ఖండించారు. భారతదేశంలో రిజర్వేషన్లు ఎవరికైనా ఉచితంగా ఇచ్చే రాయితీలు కావని, శతాబ్దాలుగా కొనసాగిన కుల వివక్ష, సామాజిక అసమానతలకు రాజ్యాంగబద్ధమైన పరిష్కారంగా వాటిని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ వ్యవస్థలో భాగం చేశారని ఆయన అన్నారు.

"కుల వివక్ష ఉన్నంతకాలం రిజర్వేషన్లు ఉండాలి. వివక్ష లేని సమాజం ఏర్పడిన రోజునే రిజర్వేషన్ల అవసరం గురించి చర్చించే నైతిక హక్కు సమాజానికి ఉంటుంది" అని పిట్టా వరప్రసాద్ స్పష్టం చేశారు. కులం ఆధారంగా తరతరాలుగా విద్య, ఉద్యోగాలు, భూమి, ఆర్థిక అవకాశాలు, సామాజిక గౌరవం వంటి రంగాల్లో ఎదురైన వివక్షను విస్మరించి రిజర్వేషన్లను మాత్రమే ప్రశ్నించడం సమాజ వాస్తవాలను వక్రీకరించడమేనని ఆయన అన్నారు. రిజర్వేషన్లపై అభ్యంతరం వ్యక్తం చేసే వారు ముందుగా కుల వివక్ష పూర్తిగా అంతరించిందని నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు. పాఠశాల నుంచి ఉద్యోగం వరకు, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ఎక్కడా కుల ఆధారిత వివక్ష, అంటరానితనం, సామాజిక బహిష్కరణ, అవకాశాల అసమానత లేకుండా పోయినప్పుడు మాత్రమే రిజర్వేషన్లపై పునరాలోచనకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. "రిజర్వేషన్‌ను తొలగించడం కాదువివక్షను తొలగించాలి. రిజర్వేషన్‌పై పోరాటం చేసే ముందు కుల వివక్షపై పోరాటం చేయాలి" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. రిజర్వేషన్లు సామాజిక న్యాయం సాధించే ప్రక్రియలో ఒక సాధనం మాత్రమేనని, అవి అంతిమ పరిష్కారం కాదని పిట్ట వరప్రసాద్ అన్నారు. సమాజంలో సమానత్వం, నాణ్యమైన విద్య, ఆర్థిక అవకాశాలు, భూమి మరియు ఉపాధిలో సమాన ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు కుల వివక్షపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలు కన్న సమానత్వ భారతదేశాన్ని నిర్మించాలంటే రాజ్యాంగాన్ని బలహీనపరచడం కాదు, రాజ్యాంగ విలువలను బలోపేతం చేయాలి. రిజర్వేషన్లను రద్దు చేయాలని నినదించే ముందు, కుల వివక్షను రద్దు చేయాలని నినదించండి" అని ఆయన పిలుపునిచ్చారు. రిజర్వేషన్లపై తప్పుడు ప్రచారం చేస్తూ సామాజిక వర్గాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలను తిప్పికొట్టాలని, అణగారిన వర్గాల రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) నిరంతరం పోరాడుతుందని డా. పిట్టా వరప్రసాద్ స్పష్టం చేశారు.

డా. పిట్టా వరప్రసాద్
రాష్ట్ర అధ్యక్షులు
రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్),
ఆంధ్రప్రదేశ్

# కవాడిగూడలో రోడ్ల నరకం. రోడ్లు వేయకపోతే ఆందోళన తప్పదు

## --- జీహెచ్ఎంసీ నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం

## --- తోలుపునూరి రమేష్ గౌడ్

## బిజెపి ఓబీసీ మోర్చా, సోషల్ మీడియా కో-కన్వీనర్

## మహంకాళి, సికింద్రాబాద్ జిల్లా

హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) హైదరాబాద్

కవాడిగూడ డివిజన్ లో రోడ్ల పరిస్థితి దారుణంగా మారిందని, జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని బిజెపి ఓబీసీ మోర్చా సోషల్ మీడియా కో-కన్వీనర్ తోలుపునూరి రమేష్ గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. కవాడిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ కుమారి రచన శ్రీ చొరవతో, బిజెపి నాయకులు వెంకటేష్ , డివిజన్ అధ్యక్షులు దిలీప్ యాదవ్, జిల్లా నాయకులు రమేష్ రామ్ , శ్రీనివాస్ యాదవ్ మరియు నేను ఎన్నోసార్లు పోరాడితే కొత్త బజారు నుండి శారదా మెడికల్ హాల్ వరకు డ్రైనేజ్, రోడ్డు పనులు పూర్తయ్యాయని అన్నారు.

కానీ శారదా మెడికల్ హాల్ నుండి రాజ్ కమల్ టెంట్ హౌస్, ఉన్నికోట, మల్లయ్య హోటల్ వరకు మరియు ముగ్గు బస్తీ బాలాంజనేయ కమిటీ హాల్ నుండి ఒగ్గు నగేష్ అన్న గల్లీ, సాయి అపార్ట్మెంట్ వరకు పైప్ లైన్స్ వేసి నెలలు గడుస్తున్నా రోడ్లు మాత్రం వేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోడ్ల కోసం బిజెపి తో పాటు కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు రమేష్ యాదవ్, మాజీ అధ్యక్షులు భాస్కర్, అంజయ్య గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు శ్యామ్ యాదవ్, యువ నాయకులు శివకుమార్ గౌడ్, వి. రమేష్ యాదవ్ ఇలా అన్ని పార్టీల నాయకులు పోరాడుతున్నా జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదని, ఇది వారి చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు. వర్షాలతో రోడ్లన్నీ బురద గుంతలుగా మారి పిల్లలు, వృద్ధులు నడవలేని పరిస్థితి ఉందని, రోజూ వాహనదారులు కిందపడి గాయాలపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినాయక చవితి సమీపిస్తోందని, భక్తులు పెద్ద పెద్ద వినాయక విగ్రహాలను మండపాలకు తీసుకురావాల్సి ఉందని, రోడ్లు ఇలాగే ఉంటే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, జీహెచ్ఎంసీ దీనిని దృష్టిలో పెట్టుకోవాలని హెచ్చరించారు. ఈ విషయంపై మన నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ ముఠా గోపాల్ అన్న కూడా ప్రత్యేకంగా కోరుతున్నానని, ఆయన వెంటనే జోక్యం చేసుకుని ఈ పెండింగ్ రోడ్లను 10 రోజుల్లోపు పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహనానికి కూడా హద్దు ఉంటుంది. ఇది ప్రజా ప్రభుత్వం అంటూనే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. 10 రోజుల్లో రోడ్లు వేయకపోతే కవాడిగూడ ప్రజలందరినీ కలుపుకొని జీహెచ్ఎంసీ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతాం. దీనికి జరిగే పరిణామాలకు జీహెచ్ఎంసీ అధికారులే బాధ్యత వహించాలి అని రమేష్ గౌడ్ తేల్చి చెప్పారు.



# సూర్యోదయ విద్యానికేతన్ హై స్కూల్ కి బారికేట్స్ అందజేసిన సిహెచ్ యాదయ్య

## మహేశ్వరం మండల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య

హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రవీణ్ కృష్ణ చారి ఆగస్టు 24:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్ పేట్ గ్రామంలో.. సూర్యోదయ విద్యానికేతన్ హై స్కూల్ మందు రోడ్డుపై వాహనాలు స్పీడ్ గా వెళ్లడంతో.. వెంటనే మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ని సంప్రదించి.. విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా భారికేట్స్ ఇప్పించవలసిందిగా విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించిన సిహెచ్ యాదయ్య.. నిమ్స్ హాస్పటల్ డాక్టర్ రామ్ రాజ్ నీ సంప్రదించగా.. విద్యార్థులు సురక్షంగా ఉండాలని లక్ష్యంతో వెంటనే సిహెచ్ యాదయ్య ఒకే ఒక్క ఫోన్ కాల్ తో.. బారికెట్స్ పంపించడం జరిగింది అడిగిన వెంటనే స్పందించినందుకు సిహెచ్ యాదయ్య నిమ్ హాస్పిటల్ డాక్టర్ రామ్ రాజుకు ధన్యవాదాలు.. చిన్నారులను దృష్టిలో ఉంచుకొని బారికేట్స్ ఏర్పాటుచేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్యకి.... సూర్యోదయ విద్యానికేతన్ హై స్కూల్ యజమాన్యం నర్సింహా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు




# విద్యా రంగ సమస్యలపై నిరంతర పోరాటం

## మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను పునఃప్రారంభించే వరకు ఉద్యమం

### ఎస్ఎఫ్ఐ



పరకాల, ఆగష్టు 24 హైదరాబాద్ ఎస్టేట్:
విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ అన్నారు. సోమవారం పరకాలలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ.. పరకాల మండలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందన్నారు. మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను తిరిగి ప్రారంభించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పరకాల మండల, పట్టణ పరిధిలోని విద్యా రంగ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని నూతన కమిటీకి పిలుపునిచ్చారు. నూతన మండల కమిటీ అధ్యక్షుడిగా బొచ్చు ఈశ్వర్, కార్యదర్శిగా కోగిల సాయితేజ, ఉపాధ్యక్షుడిగా రాహుల్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్, పట్టణ సహాయ కార్యదర్శి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై బీఎల్ఓలు, జీపీవోలకు దిశానిర్దేశం

## 52 పోలింగ్ కేంద్రాల్లో 11,824 మంది ఓటర్లకు నోటీసులు



గీసుకొండ, ఆగష్టు 24 హైదరాబాద్ ఎస్టేట్:
ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని గీసుకొండ తహసీల్దార్ ఎండీ రియాజుద్దీన్ సూచించారు. ఈ ప్రక్రియపై బీఎల్ఓలు, గ్రామ పంచాయతీ అధికారులు (జీపీవోలు)తో సోమవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. గీసుకొండ మండలంలోని 52 పోలింగ్ కేంద్రాల పరిధిలో వివిధ కారణాలతో 11,824 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. 2002లో నమోదైన ఓటరు వివరాలకు, ప్రస్తుతం ఉన్న వివరాలకు వ్యత్యాసం ఉన్నవారికి నోటీసులు అందజేస్తామని చెప్పారు. నోటీసులు అందుకున్న వారు తమ ఓటు హక్కును కొనసాగించేందుకు ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు, ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒకదాన్ని బీఎల్ఓలకు సమర్పించాలని సూచించారు. ఈ నెల 27 నుంచి గ్రామ పంచాయతీ, వార్డు కార్యాలయాల్లో బీఎల్ఓలు, జీపీవోలు అందుబాటులో ఉంటారని తెలిపారు. గ్రేటర్ వరంగల్‌లోని 15, 16, 17 డివిజన్లతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలను సమర్పించాలని సూచించారు. పత్రాల సమర్పణతో పాటు అక్కడే ఫొటో తీసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ఓటర్లు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహనతో స్పందించాలని కోరారు. సమర్పించాల్సిన పత్రాలు: ఉద్యోగ, పెన్షన్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్టు, విద్యా అర్హత పత్రాలు, శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం, అటవీ హక్కుల ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, జాతీయ పౌర పట్టిక, 1987 జూలై 1కు ముందు ప్రభుత్వం లేదా స్థానిక సంస్థలు జారీ చేసిన పత్రాలు, కుటుంబ రిజిస్టర్, భూమి లేదా ఇంటి పత్రాలు, ఆధార్ కార్డు తదితర పత్రాల్లో ఏదో ఒకదాన్ని సమర్పించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ కె. రామన్న, బీఎల్ఓ సూపర్‌వైజర్లు ఉదయశ్రీ, సాంబయ్య, మధుచందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో సీనియర్స్ విభాగంలో సూర్యప్రకాశ్‌కు స్వర్ణం

హైదరాబాద్, ఆగస్టు 24: లాల్‌దర్వాజా బాలాగంజ్‌కు చెందిన డాక్టర్ ఎస్. సూర్యప్రకాశ్ తొలి వరల్డ్ ఓపెన్ తైక్వాండో చాంపియన్‌షిప్2026లో స్పీడ్ పంచింగ్ సీనియర్స్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణ పతకం సాధించి ప్రతిభ చాటారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన పోటీల్లో సూర్యప్రకాశ్ అద్భుత ప్రదర్శనతో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. విజేతకు తైక్వాండో అంతర్జాతీయ కోచ్, నాగర్‌కర్నూల్ తైక్వాండో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు రాథోడ్ నాయక్ గోల్డ్ మెడల్‌తో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు.



RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER తెలుగు దిన పత్రిక hyderabadestate.co.in
25 మంగళవారం ఆగస్టు 2026

# ప్రజా పాలనలో అర్జీ.. డోంగ్రీ పంచశీలకు పక్కా ఇల్లు ఎప్పుడు?


Citizen Copy
GOVERNMENT OF TELANGANA
Sirpur - T Mandal Prajavani Acknowledgment

| | | | |
|---|---|---|---|
| Grievance ID: | DKURB24082600100 | Grievance Date: | 24-AUG-2026 |
| Citizen Name: | Dongri Ravinder | Mobile No.: | 9502986170 |
| Gist of Grievance: | Request to Sanction of Indiramma house | | |

Your Grievance has been forwarded to the AE Housing - Sirpur - T for resolution. Kindly note the Grievance ID for further reference.

This is a system-generated receipt. No signature required
"You can track the status using the above grievance ID on the Prajavani portal (prajavani.cgg.gov.in)."

## - దరఖాస్తు చేసి 2 ఏళ్ల 7 నెలలు.. ఇంకా ఎదురుచూపులే
## - శిథిలమైన పెంకుటిల్లులో పేద కుటుంబం.. వర్షం పడితే ఇంట్లోకి నీరు
## - గోడలకు పగుళ్లు.. దెబ్బతిన్న పైకప్పు.. ఎప్పుడు ఏ ప్రమాదమోనన్న భయం
## - 2023 డిసెంబరు 30న ప్రజా పాలనలో దరఖాస్తు.. తాజాగా ప్రజావాణిలో మరోసారి వినతి

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆగష్టు 24
పేద కుటుంబానికి సొంతింటి కల ఇప్పటికీ కలగానే మిగిలింది. ప్రజా పాలనలో దరఖాస్తు చేసి రెండేళ్లకు పైగా గడిచినా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదు. ఇల్లు వస్తుందన్న ఆశతో కాలం వెళ్లదీస్తున్న కుటుంబం మరోవైపు శిథిలమైన పెంకుటిల్లులో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తోంది. వర్షం కురిసినప్పుడల్లా పైకప్పు నుంచి నీరు కారుతుండటంతో ఇంట్లో ఉండటమే ఇబ్బందిగా మారింది. బలహీనంగా మారిన గోడలు, దెబ్బతిన్న పైకప్పు కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన కుటుంబ సభ్యులను వెంటాడుతోంది. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీకి చెందిన డోంగ్రీ పంచశీలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ ఆమె కుమారుడు డోంగ్రీ రవీందర్ సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. పేద కుటుంబానికి పక్కా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రస్తుతం నివాసముంటున్న పెంకుటిల్లు కూడా శిథిలావస్థకు చేరిందని తెలిపారు. 2023 డిసెంబరు 30న ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసినా ఇప్పటివరకు మంజూరు కాలేదని పేర్కొన్నారు.

**దరఖాస్తు చేసి.. రెండేళ్లు దాటినా..**
ప్రభుత్వం పేదలకు పక్కా ఇళ్లు కల్పించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ప్రజా పాలనలో 30-12-2023న ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసినట్లు రవీందర్ తెలిపారు. దరఖాస్తు తీసుకున్న అధికారులు పరిశీలన చేసి అర్హతను నిర్ధారించి ఇల్లు మంజూరు చేస్తారని కుటుంబం ఆశించిందన్నారు. అయితే నెలలు గడిచాయి.. ఏడాది దాటింది.. రెండేళ్లు కూడా పూర్తయ్యాయి. అయినా తమ దరఖాస్తుకు మాత్రం పరిష్కారం కనిపించలేదని తెలిపారు. 2026 ఆగస్టు 24 నాటికి దరఖాస్తు చేసి 2 సంవత్సరాలు 7 నెలలు 25 రోజులు పూర్తయినట్లు పేర్కొన్నారు. ఇంతకాలం ఎదురుచూసినా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో మరోసారి ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వాల్సి వచ్చిందన్నారు. గతంలో ఇచ్చిన దరఖాస్తుపై అధికారులు ఏం చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించారా? కుటుంబ అర్హతను నిర్ధారించారా? క్షేత్రస్థాయిలో ఇంటిని పరిశీలించారా? ప్రస్తుతం దరఖాస్తు ఏ దశలో ఉందో అధికారులు స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**శిథిలమైన పెంకుటిల్లే ఆధారం**
పంచశీల కుటుంబం ప్రస్తుతం నివాసముంటున్న ఇల్లు చాలా కాలంగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో శిథిలావస్థకు చేరిందని రవీందర్ తెలిపారు. పాత మట్టి గోడలు బలహీనపడి పలు చోట్ల పగుళ్లు ఏర్పడ్డాయని చెప్పారు. పైకప్పు కూడా దెబ్బతిని పెంకులు పాడైపోయాయని పేర్కొన్నారు. ఇంటి పరిస్థితి రోజురోజుకూ అధ్వానంగా మారుతున్నా ఆర్థిక ఇబ్బందుల కారణంగా అవసరమైన మరమ్మతులు చేయించుకోలేకపోతున్నామని తెలిపారు. కుటుంబ అవసరాలు తీర్చుకోవడమే కష్టంగా ఉన్న సమయంలో ఇంటి నిర్మాణానికి పెద్ద మొత్తంలో ఖర్చు చేయడం తమకు సాధ్యం కాదన్నారు. పక్కా ఇల్లు లేకపోవడంతో ఎన్నాళ్ల నుంచో ఇదే ఇంటిలో ఉంటున్నామని, ఇప్పుడు ఇంటి పరిస్థితి మరింత దారుణంగా మారడంతో భయం పెరుగుతోందని తెలిపారు.

**వర్షం వస్తే ఇంట్లోకి నీరే..**
వర్షాకాలం వచ్చిందంటే కుటుంబ సభ్యుల ఆందోళన మరింత పెరుగుతోంది. పైకప్పు దెబ్బతినడంతో వర్షం కురిసిన ప్రతిసారీ నీరు ఇంట్లోకి వస్తోందని రవీందర్ తెలిపారు. ఇంట్లోని బట్టలు, ఇతర సామగ్రి తడిసిపోకుండా కాపాడుకోవడం కష్టంగా మారుతోందన్నారు. వర్షం ఎక్కువగా కురిసిన సమయంలో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంటుందని చెప్పారు. ఇంట్లో ఉండాలన్నా భయంగా.. బయటకు వెళ్లాలన్నా ఇబ్బందిగా ఉంటోందన్నారు. ముఖ్యంగా రాత్రివేళ వర్షం కురిసినప్పుడు బలహీనంగా ఉన్న గోడలు, పైకప్పు పరిస్థితిని చూసి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు.

**నూతన ఇంటికి ఆర్థిక స్థోమత లేదు**
ప్రస్తుతం ఉన్న ఇంటికి మరమ్మతులు చేయించుకునే స్థోమత కూడా తమ కుటుంబానికి లేదని రవీందర్ తెలిపారు. కొత్తగా పక్కా ఇల్లు నిర్మించుకోవడం తమ వల్ల కాదన్నారు. అందుకే ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఆశ పెట్టుకున్నామన్నారు. పథకం నిబంధనల ప్రకారం తమ కుటుంబం అర్హత కలిగి ఉంటే ప్రభుత్వం నుంచి అందే సహాయంతో సురక్షితమైన ఇల్లు నిర్మించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అర్హతను అధికారులు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

**కాగితాలపై కాదు.. ఇంటి వద్దకు వచ్చి చూడాలి**
దరఖాస్తులో నమోదైన వివరాల ఆధారంగా మాత్రమే నిర్ణయం







తీసుకోకుండా అధికారులు క్షేత్రస్థాయిలో ఇంటిని పరిశీలించాలని రవీందర్ కోరారు. ఇంటి గోడలు, పైకప్పు, పెంకుల పరిస్థితితో పాటు కుటుంబం ప్రస్తుతం ఎలాంటి పరిస్థితుల్లో జీవిస్తోందో ప్రత్యక్షంగా తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి, నివాస గృహ పరిస్థితి, పథకం నిబంధనల ప్రకారం అర్హత తదితర అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలిస్తే తమ కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులు అధికారులకు స్పష్టంగా తెలుస్తాయని తెలిపారు.

**ప్రమాదం జరిగిన తర్వాత స్పందన ఎందుకు?**
ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో శిథిలమైన ఇంటి పరిస్థితిని అధికారులు అత్యవసరంగా పరిగణించాలని రవీందర్ కోరారు. భారీ వర్షాలు కురిసే సమయంలో గోడలు, పైకప్పు మరింత బలహీనపడే అవకాశం ఉందని తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే ఇంటి పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబం భద్రతకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రజా పాలనలో అర్జీ.. మళ్లీ ప్రజావాణిలో వినతి**
ఒక సమస్య పరిష్కారం కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసినా ఇంతకాలం పరిష్కారం కాకపోవడంతో మరోసారి ప్రజావాణిని ఆశ్రయించాల్సి వచ్చిందని రవీందర్ తెలిపారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తును అధికారులు మరోసారి పరిశీలించి ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఒకే సమస్యపై పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా దరఖాస్తుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాజాగా ప్రజావాణిలో ఇచ్చిన వినతిపత్రంపైనైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని కోరారు.

**అర్హత ఉంటే.. ఇకనైనా మంజూరు చేయాలి**
ఇందిరమ్మ ఇళ్ల పథకం నిబంధనల ప్రకారం డోంగ్రీ పంచశీల అర్హురాలైతే ఇల్లు మంజూరు ప్రక్రియను ఇకనైనా వేగవంతం చేయాలని రవీందర్ కోరారు. ఇప్పటికే రెండేళ్లకు పైగా సమయం గడిచిందని, ఇంకా ఎంతకాలం వేచి చూడాలని ప్రశ్నించారు. అర్హత ఉంటే మంజూరు చేయాలని, అర్హత లేకపోతే అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని కోరారు. దరఖాస్తు ఏ దశలో ఉందో కుటుంబానికి తెలియజేస్తే తదుపరి చర్యలపై స్పష్టత ఉంటుందని పేర్కొన్నారు.

**పేద కుటుంబానికి భరోసా ఎప్పుడు?**
పక్కా ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదని, పేద కుటుంబానికి అది భద్రత, భరోసా అని రవీందర్ తెలిపారు. ప్రస్తుతం శిథిలమైన పెంకుటిల్లులో జీవిస్తున్న తమ కుటుంబ పరిస్థితిని అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు . 2023 డిసెంబరు 30న ప్రజా పాలనలో సమర్పించిన దరఖాస్తుపై ఇప్పటికైనా చర్యలు తీసుకుని, తాజాగా ప్రజావాణిలో సమర్పించిన వినతిని కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. క్షేత్రస్థాయిలో ఇంటిని పరిశీలించి ఇందిరమ్మ ఇళ్ల పథకం నిబంధనల ప్రకారం అర్హతను నిర్ధారించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. వర్షం వచ్చిన ప్రతిసారీ ఆందోళనతో గడుపుతున్న పంచశీల కుటుంబానికి ఇకనైనా అధికారులు భరోసా కల్పించాలని, సురక్షితమైన గృహ వసతి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని డోంగ్రీ రవీందర్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీనివాసరావుకు ఎంపీ రవిచంద్ర నివాళి
## దశదిన కర్మకు హాజరైన పలువురు ప్రముఖులు



హైదరాబాద్, ఆగష్టు 24 హైదరాబాద్ ఎస్టేట్: స్వర్గీయ జోగినిపల్లి శ్రీనివాసరావుకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఘన నివాళు లర్పించారు. సోమవారం కొంపల్లిలోని ఆస్పిషియస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్రతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, మాజీ ఎంపీ కే.ఆర్. సురేష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు ఉన్నారు. అనంతరం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బావమరిది, శోభమ్మ తమ్ముడు జోగినిపల్లి శ్రీనివాసరావు ఈ నెల 13న మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన దశదిన కర్మను సోమవారం నిర్వహించగా, రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై నివాళులర్పించారు.

# రేగొండలో ప్రపంచ జానపద దినోత్సవ జాతర పోస్టర్ ఆవిష్కరణ
## రేగొండ ఎస్సై దాసరి సుధాకర్




హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్
రేగొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో ఈ నెల 26న నిర్వహించనున్న ప్రపంచ జానపద దినోత్సవ జాతర పోస్టర్‌ను రేగొండ ఎస్సై దాసరి సుధాకర్ ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమ జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జన్నె యుగేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దాసరి సుధాకర్ మాట్లాడుతూ జానపద కళలు, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు మరియు సకల కళారూపాలను ప్రోత్సహించడంతో పాటు కళాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రపంచ జానపద దినోత్సవ జాతరను నిర్వాహకులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండ్ర కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనుకుంట్ల సంధ్య, తదితరులు పాల్గొన్నారుఈ నెల 26న రేగొండ మండల కేంద్రంలో నిర్వహించనున్న జాతరలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన కళాకారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం : కేఎల్ఆర్





హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రజెంట్ కృష్ణ చారి ఆగస్టు 24
కొలన్‌గూడలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి
కందుకూరు: పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు అనేది కేవలం ఒక కల మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి ప్రతీక అని మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ( కేఎల్ఆర్) అన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం కొలన్‌గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన ఇళ్లను కెఎల్ఆర్ ప్రారంభించారు. నూతన గృహాల ప్రారంభోత్సవం సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాల్లో నెలకొన్న ఆనందాన్ని చూసి ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒక గొప్ప భరోసాగా నిలుస్తోందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి సహాయం అందిస్తోందన్నారు. పేదల సొంత ఇంటి కలను నిజం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన ఉద్దేశమని కేఎల్ఆర్ పేర్కొన్నారు. ఇల్లు లేని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకం ద్వారా న్యాయం జరిగేలా చూడాలని, ఎలాంటి రాజకీయాలు, వివక్షలకు తావులేకుండా నిజమైన అర్హులకు సంక్షేమ పథకాల ఫలాలు అందాలని అన్నారు. "ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదు... ఒక కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవం, భవిష్యత్తుపై నమ్మకం" అని కెఎల్ఆర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో పెరిగే పిల్లలు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రతి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో కనిపిస్తున్న ఆనందమే ఈ పథకం విజయానికి నిదర్శనమని కెఎల్ఆర్ అన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వానికి, కేఎల్ఆర్ కు లబ్ధిదారుల కృతజ్ఞతలు కొలన్‌గూడ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గోరిబీ, పర్వీన్, మానస, పోచమ్మ, పద్మ తదితరులు తమకు సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, కేఎల్ఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబాలకు సొంత గూడు లభించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్
కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, దేవ బయ్ భాస్కర్ రెడ్డి,కృష్ణా నాయక్, రాణా ప్రతాప్ రెడ్డి,మహేష్ గౌడ్, సరికొండ పాండు, దంతోజి నరసింహ చారి, వెంకటేష్ గౌడ్,నాయకులు, కార్యకర్తలు, దేవాలయ కమిటీ డైరెక్టర్లు, డివిజన్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు
గ్రామ అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ.. మాట్లాడుతూ మండల కేంద్రంలోని కొలనుగూడ గ్రామం 11 ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేశామని అన్నారు...
కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ వేణుగోపాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బండరాజు, వార్డ్ మెంబర్స్ 8 వార్డ విజయ శ్రీనివాస్, 1వార్డు కవిత జంగయ్య, శేఖర్ యాదవ్, సయ్యద్ సలీ, బండ కిష్టయ్య, బండ మల్లేష్ ట్రాక్టర్,ఆదార్ల నరేష్,.... బన్నీ, బండ మధు, శివ యాదవ్, భూపాల్ రెడ్డి, శ్రీ గ్రామ మహిళలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in


# కేబుల్ ఛానళ్ళ సమస్యలు పరిష్కరించండి

## -ఐపీ టీవీలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి

## -మీడియా అకాడమీ ఛైర్మెన్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఆగస్టు 24:
రాష్ట్రవ్యాప్తంగా కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నాయకత్వంలో పలువురు కేబుల్ ఛానళ్ళ నిర్వహకులు, ఫెడరేషన్ నాయకులు సోమవారం తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డిని కలిసి కేబుల్ ఛానళ్ళ అక్రెడిటేషన్ కార్డుల సమస్య పై చర్చించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఎన్నో ఏళ్ళుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతితో కేబుల్ నెట్వర్క్ ద్వారా నడుస్తున్న కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని, దీనివల్ల ఆయా ఛానళ్ళలో పని చేస్తున్న జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఎంతోమంది సీనియర్ జర్నలిస్టులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి కొన్నేళ్ళుగా నడుపుతున్న కేబుల్ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో అన్యాయం చేయడం తగదని, ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం లేకపోయినప్పటికీ జర్నలిజం పట్ల వారికున్న మక్కువతో కష్ట నష్టాలకోడ్చి నడుపుతున్న కేబుల్ ఛానళ్ళకు ప్రభుత్వం ఇచ్చే ఏకైక అక్రెడిటేషన్లు కూడా సరిగా ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో చాలా కేబుల్ నెట్వర్క్ సంస్థలు కొత్త టెక్నాలజీతో ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ) నెట్వర్క్ ద్వారా న్యూస్ ఛానళ్ళను నడుస్తున్నాయని, సీనియారిటీ ఉన్న ప్రతి కేబుల్ ఛానల్ తో పాటు అన్ని అర్హతలున్న కొత్త ఛానళ్ళకు, ఐపీ ఆధారిత న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య కోరారు.కేబుల్ ఛానళ్ళ సంఖ్య, జర్నలిస్టుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కేబుల్ చానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు తగ్గించకుండా,కనీసం గతంలో ఇచ్చిన మాదిరిగా, జిల్లాకు 4, రాష్ట్ర స్థాయిలో 12 కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి అన్నారు. ఇప్పటికే అన్ని అర్హతలతో అక్రెడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న కేబుల్ ఛానళ్ళకు వెంటనే కార్డులు ఇవ్వాలని, ఐపీ నెట్వర్క్ లో నడుస్తున్న న్యూస్ ఛానళ్ళను కూడా గుర్తించి అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. అనంతరం వారు ఛైర్మన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో-కన్వీనర్ ఎస్. రవికుమార్, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు గిరిబాబు, వెంకట్, కుమారస్వామి, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ పరిశీలన

## మంత్రి కొండా సురేఖ హాజరు.. పకడ్బందీ ఏర్పాట్లకు ఆదేశం



వరంగల్, ఆగస్టు 24 హైదరాబాద్ ఎస్టేట్:
వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. మంగళవారం రంగసాయిపేటలో నిర్వహించనున్న కార్యక్రమ ఏర్పాట్లను సోమవారం జిల్లా అటవీ శాఖ అధికారి నిఖిత, వరంగల్ ఆర్డీవో సుమ, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. రంగసాయిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణాలను సందర్శించిన కలెక్టర్.. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొననున్న వన మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమ వేదిక, మొక్కలు నాటే ప్రాంతం, ఇతర మౌలిక ఏర్పాట్లపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలు, అధికారులు, అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. శాఖల వారీగా అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ, పరస్పర సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట డీఆర్డీవో పీడీ నాగపద్మజ, డీహెచ్ఎస్ఓ శ్రీనివాసరావు, వరంగల్ కిలా వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్ ఇక్బాల్, అటవీ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది



హైదరాబాద్ ఎస్టేట్ 22 ఆగష్టు మంచిర్యాల రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనలను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ ఆరోపించారు. క్యాతనపల్లి మునిసిపాలిటీ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత పారిశ్రామిక రంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో పాతబడిన సాంకేతిక సిలబస్‌తో విద్యార్థులు పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడం కష్టమవుతుందని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపడుతోందని వివరించారు. ఌ×, రోబోటిక్స్, ఆటోమేషన్, ఆధునిక తయారీ సాంకేతికతలు వంటి భవిష్యత్ రంగాల్లో విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందించడం ద్వారా వారికి మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్ కళాశాల వద్ద విద్యార్థులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు మరియు మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి స్వయంగా అక్కడికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడటం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల సమస్యలను, సందేహాలను మంత్రి స్వయంగా విని, ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణల ఉద్దేశ్యాన్ని వివరించారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి నష్టం జరగదని మంత్రి వారికి భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. ఆ క్రమంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడిన మాటలు వక్రీకరించడం బీఆర్ఎస్ దివాళాకోరు రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు. ఖు= , తన అనుచరులు చేస్తున్న అసత్య ప్రచారాలు, దుష్ప్రచారాలు, సోషల్ మీడియా ట్రోలింగ్‌లను వెంటనే నిలిపివేయాలని హెచ్చరించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ, కేటీఆర్ మరియు బీఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం విద్యార్థులను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును రాజకీయ ప్రచారానికి ఉపయోగించుకోవడం బాధ్యతారాహిత్యమని అన్నారు. జీవో నంబర్ 97 ద్వారా పాలిటెక్నిక్ నైపుణ్యాభివృద్ధి వ్యవస్థను ఆధునీకీకరించి శక్తి స్కీం ద్వారా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో అనుసంధానం చేసే చర్యలను ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు.
విద్యార్థులు సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారం ఆధారంగా తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు. డిప్లొమా విద్యార్థులకు ఉన్నత విద్యలో కొనసాగేందుకు లెటరల్ ఎంట్రీ ద్వారా బీటెక్ రెండో సంవత్సరంలో ప్రవేశించే అవకాశం యథావిధిగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. విద్యా వ్యవస్థపై బీఆర్ఎస్ నాయకులు మాట్లాడే ముందు తమ పదేళ్ల పాలనలో జరిగిన పరిణామాలను గుర్తు చేసుకోవాలని సూచించారు. గ్లోబరీనా సంస్థకు సంబంధించిన ఇంటర్మీడియట్ పరీక్షల అవకతవకల వ్యవహారం, విద్యార్థుల ఆత్మహత్యలు, గ్రూప్-1 పరీక్షల రద్దు వంటి పరిణామాలు రాష్ట్ర ప్రజల జ్ఞాపకాల్లో ఇంకా ఉన్నాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, వారిని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకుండా ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలపై నిర్మాణాత్మక సూచనలు చేయాలని బీఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు.విద్యార్థుల భవిష్యత్తు విషయంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని, ఆధునిక సాంకేతిక విద్య ద్వారా తెలంగాణ యువతకు దేశ, అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు దాముక శిరీష, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, అధికార ప్రతినిధి మొట్టె సుధాకర్, పట్టణ ఉపాధ్యక్షురాలు సృజన, ప్రధాన కార్యదర్శులు గోపు రాజం, ఏల్పుల సత్యనారాయణ, అధికార ప్రతినిధి రాజ్ కుమార్, కార్యదర్శులు పైడాకుల శ్రీనివాస్, నర్రా శ్రీనివాస్, వెనిగల శ్రీనివాస రావు, నాయకులు జోగుల వెంకటేశ్వర్లు, దాముక రమేష్, పచ్చిక లక్ష్మారెడ్డి, నరేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 19,20 తేదీలలో...

# ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సమావేశాలు



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు 24:
ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ సమావేశాలు సెప్టెంబర్ 19,20 తేదీలలో బీహార్ రాష్ట్రంలోని బోధ్ గయాలో జరుగుతాయని ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు.అదే విధంగా అక్టోబర్ 28న ఐఎఫ్ డబ్ల్యూజే 76వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ రోజు దేశవ్యాపిత జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్ తో ఢిల్లీలోని జంతర్ మంతర్ లో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించాలని జాతీయ కార్యవర్గం నిర్ణయించిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో పాత్రికేయుల రక్షణకు ప్రత్యేక చట్టం, సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జర్నలిస్టుల రైల్వే రాయితీ పునరుద్ధరణ తదితర డిమాండ్ల సాధనకై తలపెట్టిన ఢిల్లీ జంతర్ మంతర్ నిరసనకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి జర్నలిస్టులను సమీకరించడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ 19,20 తేదీలలో బోధ్ గయాలో జరిగే జాతీయ కౌన్సిల్ సమావేశాలకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఆయా రాష్ట్రాల అధ్యక్ష,కార్యదర్శులు హాజరవుతారని పేర్కొన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు గోపాల్ మిశ్రా అధ్యక్షతన బోధ్ గయాలో జరిగే ఈ రెండు రోజుల జాతీయ కౌన్సిల్ సమావేశాలలో ఆయా రాష్ట్రాల సమస్యలు, జాతీయ స్థాయి జర్నలిస్టుల సమస్యల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని మామిడి సోమయ్య తెలిపారు. పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ, జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులు, రక్షణ చట్టాలు తదితర అంశాలపై జాతీయ సమావేశాలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ జిల్లాలకు చెందిన ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని, అదేవిధంగా అక్టోబర్ 28న ఢిల్లీ జంతర్ మంతర్ లో జరిగే నిరసన ప్రదర్శన కు రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులను తరలిస్తామని అన్నారు.

## 1,570వ రోజు నిరంతర జాతీయ పతాక ఆవిష్కరణ

హైదరాబాద్, ఆగస్టు 24: దేశభక్తి, జాతీయ ఐక్యతకు ప్రతీకగా రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త ఏలుక సురేష్ గౌడ్ సోమవారం వరుసగా 1,570వ రోజు భారత జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆయన సన్నిహిత మిత్రుడు ఆర్.కె. బాబన్న పాల్గొన్నారు. అలాగే వందే ప్రజా ఎం.కె. శ్రీనివాస్, ఉపేందర్ ప్రసాద్ దూబే, డి.ఎన్. రావు, రాఘవేంద్ర గౌడ్, ములుగు అనిత తదితర ప్రముఖులు, సామాజిక నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏలుక సురేష్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ పతాకం దేశ గౌరవానికి, ఐక్యతకు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అని అన్నారు. ప్రతి రోజూ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా యువతలో దేశభక్తిని పెంపొందించి, రాజ్యాంగ విలువలను పరిరక్షించే బాధ్యతను గుర్తు చేయడమే తన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు అమరవీరులకు నివాళు లర్పించి, జాతీయ సమైక్యత, సామాజిక సామరస్యం, బాధ్యతాయుత పౌరసత్వాన్ని బలోపేతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.











